ప్రజాశక్తి

ఆదివారం 27 జులై 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

బర్లీ పొగాకు కొనుగోలులో..

కౌలు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- రైతులు ముళ్లుగర్రను వదిలేసే పరిస్థితి దాపురించింది..
- రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి కృష్ణయ్య

ప్రజాశక్తి-ఇంకొల్లు

రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న బర్లీ పొగాకు విషయంలో ముందుగా కౌలు రైతులకు ప్రాధాన్యత కల్పించి.. వారి పొగాకునే మొదట కొనుగోలు చేయాలని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఇంకొల్లు మండలంలోని గంగవరంలో ఉన్న మంచాల వెంకటరామయ్య-రంగమ్మ విద్య, వైద్య కళా విజ్ఞాన వేదికలో ఇంకొల్లు ప్రాంత రైతుల సమావేశం శనివారం నిర్వహించారు. రైతుసంఘం నాయకులు కాకర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి కృష్ణయ్య మాట్లాడుతూ మార్కెట్ యార్డులలో పొగాకు కొనుగోలు కేంద్రాలలో పెత్తందారుల హవానే కొనసాగుతోందన్నారు. దీంతో సన్న, చిన్నకారు రైతులతో పాటు కౌలు రైతులు నష్టపోతున్నారని తెలిపారు. మార్క్‌ఫెడ్ అధికారులు, మార్కెటింగ్ అధికారులు చొరవ చూపి.. ముందుగా కౌలు రైతుల పొగాకు కొనుగోలు విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టి.. వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెద్దలు చెప్పినట్లుగా రైతులు ముళ్లుగర్రను వదిలేసే పరిస్థితి వ్యవసాయానికి ప్రస్తుతం దాపురించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో, దేశంలో పండించిన పంట ఉత్పత్తులను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయకుండా చౌకగా వస్తున్నాయన్న నెపంతో పలు వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేసుకోవటమే దీనికి ప్రధాన కారణమన్నారు. వ్యవసాయం విషయంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసే విధానాలనే ▶ 2లో

సభావేదికపై మంత్రులు, ఎమ్మెల్యేలు..

రెండేళ్లలో 'వెలిగొండ' పూర్తి

- మార్కాపురం జిల్లా ఏర్పాటుకూ సిద్ధం
- తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన 'ఎన్టీఆర్'
- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- ఘనంగా ఎన్టీఆర్ కాంస్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

వచ్చే రెండేళ్లలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి.. పశ్చిమ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందిస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శనివారం నాడు పెద్దదోర్నాల పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టును ▶ 2లో

ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు

నిరసన సందర్భంగా డిఇఒ కార్యాలయ అధికారులకు అర్జీ ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

డిఇఒ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయుల నిరసన 5లో ▲

స్మార్ట్ మీటర్ల వల్ల వచ్చే సమస్యలపై ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

స్మార్ట్ మీటర్లు బిగించొద్దు

సెకీ ఒప్పందానికి వ్యతిరేకంగా ఇంటింటి ప్రచారం 3లో ▲

రెండేళ్లలో 'వెలిగొండ' పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి చేయకుండానే గత వైసీపీ ప్రభుత్వం పూరైనట్లు గొప్పలు చెప్పి.. జాతికి అంకితం చేసిందని ఆరోపించారు. ఈ ప్రాంత రైతాంగాన్ని మోసం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెలిగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి.. నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. వీటన్నింటినీ పూర్తి చేసుకొని రెండేళ్లలో వెలిగొండ ప్రాజెక్టును తప్పకుండా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో తమ అధినేత చంద్రబాబు నాయుడు మార్కాపురంను జిల్లా చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీకి తాము కట్టుబడి ఉన్నామన్నారు.

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో లో ఓల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైనన్ని విద్యుత్ సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యర్రగొండపాలెం నియోజకవర్గంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. నల్లమల చెంచు గూడేల్లో విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాలుట్లలో విద్యుత్ సౌకర్యం కోసం టెండర్లను కూడా పిలిచామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు ఇంచార్జి ఎరిక్షన్‌బాబుకు సహకరిస్తున్నామన్నారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఆగష్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రానున్న ప్రతి ఎన్నికల్లో ప్రజలంతా టిడిపికి అండగా ఉండాలన్నారు. కార్యక్రమానికి టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ఎరిక్షన్‌బాబు అధ్యక్షత వహించగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్, సంతనూతల పాడు శాసనసభ్యులు విజయ్‌కుమార్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుమల అశోక్‌రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, రాష్ట్ర మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మరిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడారు. ముందుగా దోర్నాల ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద నుంచి టాప్ లేని వాహనంపై ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్దకు చేరుకున్నారు. నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కౌలు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం కూడా తూచా తప్పకుండా పాటిస్తోందన్నారు. రైతులు నష్టాలపాలై, వారి కుటుంబాలు అప్పులపాలై.. వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. రైతులందరూ ఐక్యంగా పోరాడి వ్యవసాయ సంక్షోభాన్ని నివారించుకోవలసిన అవసరం రానున్న రోజుల్లో ఎంతైనా ఉందని చెప్పారు. పొగాకు కొనుగోళ్ల విషయంలో ఇప్పటికైనా మార్కెట్ యార్డ్ అధికారులు, ప్రభుత్వం పంథా మార్చుకొని, కౌలు రైతులకు ప్రాధాన్యత ఇవ్వకపోతే మళ్లీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను కూడగట్టి ఉద్యమాలు చేసి రోడ్డెక్కే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు చివరి ఆకు వరకు కొంటామని ప్రకటించినా.. అది మాటల్లోనే గానీ చేతల్లో లేదని ప్రస్తుత పరిస్థితి చూస్తే అర్థమవుతోందన్నారు.

రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమళ్ల రామకోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి, అన్నం ఆదియ, మాదాల అంజయ్య, బొగ్గవరపు శంకర్రావు, నలతోటి భానుప్రసాద్, ఎన్ బాబూరావు, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

చిన్నారులతో మాట్లాడుతున్న మంత్రి స్వామి

బాలికల హాస్టల్ తనిఖీ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో కలిసి శనివారం రాత్రి మండల పరిధిలోని రాయవరం గ్రామ సమీపంలో గల అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి డోల వీరాంజనేయ స్వామి వసతి గృహంలోని డార్మెటరీ రూములు, టాయిలెట్లు, వంటగదిని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు అందజేస్తున్న భోజనం రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ విద్యార్థినులకు ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని సమాజంలో మంచిగా రాణించాలని కోరారు. విద్యతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. తమ వసతి గృహంలో నీటి సమస్య అధికంగా ఉందని, శానిటేషన్ సరిగా నిర్వహించడం లేదని విద్యార్థులు ఈ సందర్భంగా వారి దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి చెప్పారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట సబ్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ప్రధానోపాధ్యాయురాలు ఆశాలత, తహశీల్దార్ చిరంజీవి, ఇతర అధికారులు ఉన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జూనియర్ డివిజన్ నరసరావుపేట
IA No; 234/2025. OS No; 566/2022

Between;
Sk. సైదా ... పిటిషనర్/2వ డిపెండెంట్
V/S
Sk.పాచ్చావి మరియు మరి కొందరు .... రెస్పాన్డెంట్స్/ప్లెయింటిఫ్

R4) Sk.Shamshoon, W/o బాజీవలి, వయసు 44 సంవత్సరాలు, R/o D.No. 14/185, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర 7 వ లైన్, వుచ్చల మెట్ట, దర్శి పట్టణం & మండలం, ప్రకాశం జిల్లా, AP.

పై నెంబర్ పిటిషన్ ను నందు నేను పిటిషనర్ అయి ఉన్నాను. పై నెంబరు పిటిషనులో R4 అయిన Sk.Shamshoonకు శ్రీయుత కోర్టువారి నుండి ఎన్నిసార్లు సమన్లు జారీ చేసినను మీరు తీసుకొనని కారణంగా శ్రీయుత కోర్టు వారు IA No.234/25 లో ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. వాయిదా ది. 22-08-2025 అయి ఉన్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 10-30 ని.లకు మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ శ్రీ పై కోర్ట్ వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుములంగా తెలియజేయడమైనది.

ఇట్లు.
పి.చక్రపాణి, న్యాయవాది,
కెఐఆర్ కాంప్లెక్స్, స్టేషన్ రోడ్డు, నరసరావుపేట,
పల్నాడు జిల్లా. 9885644203

మహారాజ శ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No. 1133/2019

UCO బ్యాంక్, ఒంగోలు బ్రాంచ్
రిప్రజంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ....వాది
మరియు
శరణ్య శిల్క్ రిప్రజెంటెడ్ బై ఇట్స్
ప్రొ: మేడపి చంద్ర శేఖర్ బాబు ....ప్రతివాది

To:
Saranya Silks
Rep. by its Prop: Medapi Chandrasekhar Babu Son of Venkatachari, R/o. D.No.26-157, Pappu Bazaar, Ongole-523 001, Prakasam District.

పై కేసులో మీకు నోటీసు నిమిత్తం అనేక పర్యాయాలు రిజిష్టరు పోస్టుద్వారా మరియు కోర్టుద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, కోర్టువారి వుత్తర్వుల ప్రకారం ఈపేపరు ద్వారా మీకు నోటీసులు పంపడమైనది. కావున మీరు13-08-2025వ తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు స్వయంగా గాని, లాయరుద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపరచటమైనది.

వాయిదా తేది : 13-08-2025

ఇట్లు
బొడ్డు రామలింగం
వాది తరపున
న్యాయవాది, ఒంగోలు

వేలం ప్రకటన
మహారాజశ్రీ పర్చూరు సివిల్ జడ్జి సినియర్ డివిజన్ వారి కోర్టులో
EP No : 20/2019
OS No : 335/2018

Between :-
మిక్కినేని అజితేష్ ..... డి.హెచ్.ఆర్ /పిటిషనర్
And
దొప్పుల పూడి అమ్మయ్య చౌదరి .... జెడిఆర్ /రెస్పాండెంట్

పైన నెంబరు అమలు పిటిషనులో ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి ద్వారా, పై చెప్పబడిన కోర్టులో ది.11-08-2025 తేదీన ఉదయం 10.30ని.లగాయిత్తు బహిరంగ వేలం వేయబడును అని ఇందు మూలముగా ఈ ప్రకటన ద్వారా తెలియ జేయుట మైనది. కావున వేలం పాటలో పాల్గొన దలచినవారు, పాట దారులు హజరు అయి పాటలో పాల్గొన వచ్చును అని తెలియజేయుటమైనది.

షెడ్యూల్ :

ప్రకాశం జిల్లా ప్రస్తుతం బాపట్ల జిల్లా పర్చూరు S.R.O పర్చూరు మండలం లోని గొల్లపూడి గ్రామ సర్వేనంబరు 92/1 మెట్ట భూమి ఏ.4-99 సెంట్లు ఈ భూమికి హద్దులు:-

తూర్పు: ముప్పలనేని శ్రీరాములు గారి భూమి హద్దు
దక్షిణం: చింతలవుండి శ్రీనివాసరావు గారి భూమిహద్దు
పడమర :K.వెంకటేశ్వర్లు గారి భూమి హద్దు
ఉత్తరం:-గుంజి కిష్టమ్మ గారిభూమి హద్దు
DHR విలువ రూ.13,00,000/-
అమీనా విలువ రూ.20,00,000/-
వేలం తేది: 11-08-2025
తదుపరి హియరింగ్ తేది. 18-08-2025

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
కట్టా సాల్మాన్
D.H.R తరుపు అడ్వకేట్
పర్చూరు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No:140/2025
O.S.No 66/2025

దామా నిరంజన్ బాబు మరియు మరొకరు .....పిటిషనరు
మరియు
యేనికపాటి చలపతిరావు మరియు మరికొందరు ..... రెస్పాండెంట్స్

To
యేనికపాటి చలపతిరావు తండ్రి వెంకటేశ్వర్లు
R/o దామవారిపాలెం అద్దంకి టౌన్ మరియు మండలం , బాపట్ల జిల్లా.

పై నంబరు దావాలో ఇంజక్షన్ పిటీషన్ నిమిత్తం మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 02-09-2025న ఉదయం గం.10.30 నిమిషాల నుండి సాయంత్రం 5:00 లోపు పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో ఇంజక్షన్ పిటిషన్‌ను మీకు పరోక్షంగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //
మోతుకూరి సుభాష్ బాబు
మద్దినేని గృహలక్ష్మి
అడ్వకేట్స్,
అద్దంకి, బాపట్ల జిల్లా

మహారాజ శ్రీ ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారికోర్టులో
O.S.No.1017/2022

కెనరా బ్యాంక్, చీమకుర్తి బ్రాంచ్
రిప్రజంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ ...వాది
మరియు
తిరుమలశెట్టి సాయికుమార్ .....ప్రతివాది

To:
Thirumalasetty Sai Kumar Son of Srinu, R/o.Door No.7-63D, Ram Nagar Near Government School, Chimakurthy

పై కేసులో మీకు నోటీసు నిమిత్తం అనేక పర్యాయాలు రిజిష్టరు పోస్టుద్వారా మరియు కోర్టుద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, కోర్టువారి వుత్తర్వుల ప్రకారం ఈ పేపరు ద్వారా మీకు నోటీసులు పంపడమైనది. కావున మీరు05-08-2025వ తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు స్వయంగా గాని, లాయరుద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియడల మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపరచటమైనది.

వాయిదా తేది : 05-08-2025

ఇట్లు
బొడ్డు రామలింగం
వాది తరపున
న్యాయవాది, ఒంగోలు

జనరల్ నోటీసు
మహారాజ శ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
IA. No. 208/2025
FDIA. No. 834/2011
OS. No. 297/2003

గనిపినేని ఆనంతలక్ష్మి (డ్రైడ్) మరియు ఇంకొందరు
... పిటిషనర్స్
V/S
గనిపినేని వెంకటేశ్వర్లు (డ్రైడ్) మరియు ఇంకొందరు
.....రెస్పాండెంట్స్

To.
(14వ రెస్పాండెంట్)
చిలుకూరి లక్ష్మి అనుష,
D/o. లేట్ బొబ్బ దుర్గారావు,
R/o. ఇంకొల్లు గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నంబరు IAలో మీకు నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసులు పంపినా మీకు చేరనందున శ్రీ కోర్టు వారు ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 06-08-2025 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా అడ్వకేటు ద్వారా గాని హాజరై మీ యొక్క సమాధానం తెలుపుకొనవలసినది, లేని యెడల పైతెలిపిన IA మీ పరోక్షమున తీర్మానించ బడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పంగులూరి గోవిందయ్య.
అడ్వకేట్, ఒంగోలు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No 66/2025

దామా నిరంజన్ బాబు మరియు మరొకరు ....వాది
మరియు
యేనికపాటి చలపతిరావు మరియు మరికొందరు ..... ప్రతివాదులు

To
యేనికపాటి చలపతిరావు తండ్రి వెంకటేశ్వర్లు
R/o దామవారిపాలెం అద్దంకి టౌన్ మరియు మండలం, బాపట్ల జిల్లా.

పైనంబరు దావా తాలూకా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయు చున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు తేది 02-09-2025న ఉదయం గం.10.30 నిమిషాల నుండి సాయంత్రం 5:00 లోపు పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో దావాని మీకు పరోక్షంగా తీర్మానించ బడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //
మోతుకూరి సుభాష్ బాబు
మద్దినేని గృహలక్ష్మి
అడ్వకేట్స్,
అద్దంకి, బాపట్ల జిల్లా

ప్రకటన

ప్రకాశం జిల్లా శింగరాయకొండ మండలం సింగరాయకొండ గ్రామానికి చెందిన నేను అనగా డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ తండ్రి డాక్టర్ బత్తుల శివరామిరెడ్డి అను నాకు M/S. సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్ ఫరం నందు మేనేజింగ్ పార్టనర్‌గా 35 పైసలు భాగంలో కొనసాగుతున్నాను. నా వ్యక్తిగత అవసరాలు రీత్య నాకు సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు భాగంగా ఉన్న 35 పైసలు భాగాన్ని దొడ్డ అరుణ భర్త దొడ్డ కరుణాకర్ రెడ్డి, దొడ్డ మహేందర్ రెడ్డి తండ్రి దొడ్డ కరుణాకర్ రెడ్డి అనువారికి నా భాగమును పూర్తి గా ఇరువురికి విక్రయించుటకు నిర్ణయం తీసుకొని ఉన్నాను. సాటి భాగస్తులకు కూడా తెలియపరచియున్నాను. సదరు ఫరం నందు నేను 25-06-2025 నాటికీ రిటైర్మెంట్ ప్రకటించి యున్నాను. సబ్ రిజిస్ట్రార్ సింగరాయకొండ వారి కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగిన తదుపరి నా భాగానికి సంబంధించిన సర్వ హక్కులు పైన ఇరువురుకి కలవు. అందుకు సంభందించి నేను ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. రిజిస్ట్రేషన్ తదుపరి ఈ M/S. సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్ కు నాకు ఎలాంటి సంబంధం లేదని. భవిష్యత్తులో జరుగు ఈఫరంకు సంబంధించిన ఎలాంటి లావా దేవీలకు నాకు సంబంధం లేదని.ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇట్లు
డాక్టర్ బత్తుల అశోక్ కుమార్
శింగరాయకొండ
ప్రకాశం జిల్లా.

జనరల్ నోటీసు
మహారాజ శ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
IA. No. 207/2025
FDIA. No. 833/2011
OS. No. 297/2003

గనిపినేని ఆనంతలక్ష్మి (డ్రైడ్) మరియు ఇంకొందరు
...పిటిషనర్స్
V/S
గనిపినేని వెంకటేశ్వర్లు (డ్రైడ్) మరియు ఇంకొందరు
... రెస్పాండెంట్స్

To.
(14వ రెస్పాండెంట్)
చిలుకూరి లక్ష్మి అనుష
D/o. లేట్ బొబ్బ దుర్గా రావు,
R/o. ఇంకొల్లు గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నంబరు IAలో మీకు నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసులు పంపినా మీకు చేరనందున శ్రీ కోర్టు వారు ప్రజాశక్తి పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 06-08-2025 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా అడ్వకేటు ద్వారా గాని హాజరై మీ యొక్క సమాధానం తెలుపుకొనవలసినది, లేని యెడల పై తెలిపిన IAని మీపరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పంగులూరి గోవిందయ్య.
అడ్వకేట్, ఒంగోలు.

ప్రజాశక్తి
ఆదివారం 27 జులై 2025

క్రమశిక్షణతో చదివి లక్ష్యాలు సాధించాలి

ఐపీఎస్ ఎం.ఉదయ్ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

విద్యార్థులు క్రమశిక్షణ, విలువలతో చదువుకుంటే జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని ఐపీఎస్ ఎం.ఉదయ్ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కనిగిరి పట్టణంలోని పవిత్ర ఫంక్షన్ హాల్‌లో ఎంహెచ్ఆర్ పాఠశాల విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా

ఆటోగ్రాఫ్‌లు ఇస్తున్న ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి

ఉదయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో హీరోలవ్వాలంటే మంచి ప్రవర్తన, సమాజ సేవ, తల్లిదండ్రుల ఆశీస్సులు అత్యంత అవసరమన్నారు. ప్రతిరోజూ తల్లిదండ్రులకు, గురువులకు నమస్కరించి వారి దీవెనలు పొందాలన్నారు. చదువుపై దృష్టి పెట్టాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పాజిటివ్ థింకింగ్‌తో ఆలోచిస్తూ, నిర్దిష్టమైన లక్ష్యాన్ని పెట్టుకొని ప్రయత్నిస్తే తప్పక విజయాన్ని సాధించగలరని తెలిపారు. న్యూస్ పేపర్లు చదివే అలవాటు పెంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ సామాన్య పేద రైతు కుటుంబం నుంచి చదివి గ్రూపు-1 ఉద్యోగం సాధించానన్నారు. విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యం పెట్టుకొని చక్కగా చదవాలన్నారు. అపజయాలకు కుంగిపోకుండా విజయాలు సాధించాలని తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఎం హనుమంతరావు, ప్రిన్సిపాల్ వరుణ్ కుమార్ విద్యార్థులు చక్కగా చదివి భవిష్యత్తులో

ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి, డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఎమ్‌హెచ్ఆర్ పాఠశాల యాజమాన్యం ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి, డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్‌లను ఘనంగా సత్కరించారు.విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన ఈ మోటివేషన్ సెషన్ ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో ఎంఈఓల సంఘం జిల్లా నాయకులు డి.రామిరెడ్డి, జెవివి జిల్లా నాయకులు వి.మాలకొండారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు అల్లాటి పల్లి నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైకిల్ చోరీపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

ఒంగోలులోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద శనివారం నాడు సైకిల్ చోరీకి గురవడంతో ప్రజాశక్తి పేపర్ బాయ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి కథనం ప్రకారం.. ప్రజాశక్తి దినపత్రిక పేపర్ బాయ్ తంగిరాల యశ్వంత్ శనివారం నాడు ప్రజాశక్తి పేపర్ పార్శిల్స్‌ను తీసుకొచ్చి వచ్చేందుకు సైకిల్‌ను బస్టాండ్ బయట ఉంచి లోపలికి వెళ్లాడు. పేపర్ కట్ట తీసుకొని బయటకు వచ్చి చూడగా సైకిల్ కనిపించలేదు. దీంతో బాధితుడు సైకిల్ చోరీపై ఒంగోలు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బస్టాండ్ వద్ద సిసి కెమెరాలను పరిశీలించి.. తనకు న్యాయం చేయాలని కోరాడు.

నేడు ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి -చీమకుర్తి

రాజేశ్వరి

మద్దిపాడు ఎఎంసి చైర్మన్‌గా చీమకుర్తికి చెందిన మన్నం రాజేశ్వరి, పాలకవర్గ సభ్యులు ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సంతనూతలపాడు సమీపంలోని మద్దిపాడు ఎఎంసి ప్రధాన కార్యాలయం ఆవరణలో ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోల శ్రీవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు హాజరు కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని మల్లవరప్పాడు ఎస్సీ కాలనీలో నెస్ఐ నాగమల్లీశ్వరరావు సైబర్ నేరాలపై మహిళలకు, ప్రజలకు అవగాహన కల్పించారు. తమ సెల్‌ఫోన్లకు మెసేజ్ చేసి, ఓటీపి చెప్పమని ఎవరైనా అడిగితే చెప్పవద్దన్నారు. ఓటీపిల పైరుతో బ్యాంకు ఖాతాలో నగదును దోచేస్తున్నారని తెలిపారు. అలాగే దివ్యచక్ర వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్లు వాడాలన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-దర్శి

పరీక్షలు చేస్తున్న వైద్యులు

దర్శి బస్టాండ్ సమీపంలోని శ్రీనివాస పద్మావతి కల్యాణ మండపంలో పెలప్రోలు చారిట బుల్ ట్రస్ట్ సౌజన్యంతో సూత నంగా ప్రారంభించిన ఆదిత్య కేరళ ఆయుర్వేద వైద్యశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఎం.నాగేశ్వరరావు, డాక్టర్ ఎం.జోషి రాజేష్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలుకు చెందిన రిటైర్డ్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.హరిబాబు, చందలూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిజమల్లిఖార్జునరావు హాజరై రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జోషి రాజేష్ మాట్లాడుతూ తాను దర్శిలో ప్రతిరోజూ అందుబాటులో ఉంటానన్నారు. దర్శి నియోజకవర్గంలోని 5 మండలాల వారు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.

స్మార్ట్ మీటర్లు బిగించొద్దు..

సెకీ ఒప్పందానికి వ్యతిరేకంగా ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

ఇళ్లకు స్మార్ట్‌మీటర్లు బిగించవద్దని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన చర్యల్లో భాగంగా ఆదానీ కంపెనీతో కుదిరిన సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నగరంలోని గోపాలనగర్‌తో సహా పలు ప్రాంతాల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.15,484 కోట్ల అదనపు భారాన్ని మోపినట్లు ఆరోపించారు. ఇప్పుడు స్మార్ట్ మీటర్ల పేరుతో మరోసారి ప్రజలను మరోసారి దోపిడీ చేసేందుకు ప్రభుత్వం తెగబడిందని దుయ్యబట్టారు. ఆదానీతో కుదుర్చుకున్న స్మార్ట్‌మీటర్ల ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జులై 23 నుంచి 29 వరకు ఇంటింటి ప్రచారం, సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 30 నుంచి ఆగస్టు 4 వరకూ సభలు, సమావేశాలు, ప్రదర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆగస్టు 5న విద్యుత్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకుడు రాజశేఖర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శి పి.మహేష్, సాయి, సుబ్బారావు, తంబీ శ్రీను, సలార్, మోజేష్, వెంకట్రావు, జి. రమేష్, ఎన్. వీరాస్వామి, సిహెచ్.రాంబాబు, బివి.రావు, భవన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో 'కార్గిల్ విజయ్ దివస్'

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మోడల్ స్కూల్లో జెండా ఎగుర వేస్తున్న విద్యార్థులు

కనిగిరి మోడల్ స్కూల్‌లో శనివారం కార్గిల్ విజయ్ దినోత్సవాన్ని నిర్వహించారు. 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం పాకిస్తాన్ ఆక్రమణ దళాలను ఎదుర్కొని సాధించిన మహావిజయాన్ని గుర్తు చేసుకోవడం కోసం ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని పాఠశాల ప్రిన్సిపల్ పద్మావతి తెలియజేశారు. కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన వీరత్వం, త్యాగం భారత దేశ చరిత్రలో చిరస్మరణీయమని, విద్యార్థులు దేశభక్తి భావాన్ని కలిగి ఉండాలని చెప్పారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికుల త్యాగాలను గుర్తు చేస్తూ వారి కుటుంబాలకు మనం ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కార్గిల్ యుద్ధం నేపథ్యం, దాని ప్రాముఖ్యతపై వివరణాత్మకంగా ఉపన్యాసాలు నిర్వహించారు. కార్యక్రమాన్ని జాతీయ గీతంతో ముగించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు సెల్యూట్ చేశారు. అనంతరం, విద్యార్థులు "భారత్ మాతా కి జై", "వందే మాతరం" అంటూ



పదవీ విరమణ చేసిన సైనికులను సన్మానిస్తున్న దృశ్యం

దేశభక్తి నినాదాలతో మార్మోగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమణయ్య, హరికృష్ణ, సతీష్, కిషోర్, రఫీ, ప్రపంతి, జ్యోతి, మధుమతి, రవి, పాల్, రత్నరాజు, జిలానీ, రుకసన, రమేష్ జాన్, సురేష్, రాజకుమారి మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

దర్శి: విద్యార్థులు దేశం కోసం పాటుపడాలని ప్రకాశం జిల్లా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూట్ మెంబర్ కపురం శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కార్గిల్ విజయ్ దివాస్ అనే కార్యక్రమం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్‌మస్తాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు రక్షణశాఖలో చేరాలని దేశ రక్షణలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించి వారి త్యాగాలను కొనియాడారు. అనంతరం మాజీ సైనికులు మార్తల వెంకటేశ్వరరెడ్డి, ఉన్న వెంకట కోటయ్యలను ఘనంగా శాలువాలతో సన్మానించారు. సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కబీర్, కీర్తి జైహింద్ రెడ్డి, సాంబశివరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారి

రోడ్డుపై గుంతలతో ప్రయాణికుల అవస్థలు -పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు

సీఎస్‌పురం టర్నింగ్ వద్ద అధ్వానంగా రోడ్డు

ప్రజాశక్తి-సీఎస్‌పురం రూరల్

మండల కేంద్రమైన సీఎస్‌పురంలో ఆర్ అండ్‌బి రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో పాదచారులు, వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారులకు మరమ్మతులు చేయించాల్సిన ఆర్అండ్‌బి అధికారులు రహదారుల మరమ్మతులను పట్టించుకోవడం లేదు. సీఎస్‌పురం నుంచి పామూరు వెళ్లే రోడ్డులో నారాయణస్వామి పెట్రోల్ బంక్ వరకు దాదాపు అర కిలోమీటర్ మేర రోడ్డు గుంతల మయమై పోయింది. ప్రధానంగా గ్రామానికి మొదట్లో ఉన్న టర్నింగ్ వద్ద, యోగి తాత గాలి మిషన్ ప్రాంతంలో, అయ్యప్ప పెట్రోల్ బంక్ వద్ద అధికంగా

అయ్యప్ప పెట్రోల్ బంక్ సమీపంలో గుంతలమయమైన రోడ్డు

గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతల కారణంగా వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయంటూ ఆటోల యజమానులు, ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు. రోడ్డును బాగు చేయించాల్సిన ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్య వైఖరిపై వాహనదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంటలమయమైన రోడ్డును బాగు చేయించాలని కోరుతున్నారు.

అవగాహన కల్పిస్తున్న రత్నకుమార్

వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

త్రోవగుంట కంపెనీల వద్ద అంజిబాబు పొగాకు గ్రేడింగ్ కంపెనీలో పనిచేసే మహిళా కూలీలకు ఎపి ఫార్మసిస్ట్ యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఫార్మసీ ఆఫీసర్ ఎంపి.రత్నకుమార్ శనివారం అవగాహన కల్పించారు. డెంగీ నివారణ మాసోత్సవాలలో భాగంగా డెంగీ, మలేరియా, చికెన్‌గన్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధుల రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సుబ్బాయమ్మ, వెంకట్రావు, మహిళా కూలీలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న ఆనందబాబు

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పడమటివారిపాలెంకు చెందిన మురాల మారయ్య బాబు, పడమటి వెంకట నాగ కృష్ణ అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. చికిత్స కోసమైన ఖర్చులను శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు సిఫార్సుతో మంజూరైన సిఎం సహాయ నిధి మారయ్యకు రూ.1.40 లక్షలు, నాగ కృష్ణకు రూ.43,795 చెక్కు రూపంలో తన క్యాంపు కార్యాలయంలో శనివారం అందజేశారు.

ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో 71 మంది పాల్గొనగా 31 మందికి ఈపాటికే పరీక్షించి, కంటి శుక్లంల ఆపరేషన్ చేశారు. మిగిలిన 40 మందిలో 25 మందికి ఆపరేషన్ అవసరమని వైద్యులు చెప్పారు. వీరినీ కాకాని శంకర్ కంటి వైద్య శిబిరానికి సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు మాట్లాడుతూ ప్రతి నెల చివరి శనివారం కంటి శిబిరం నిర్వహిస్తామని, పేదలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్యాంపు చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, ఇద్దరు శంకర్ కంటి వైద్యశాల డాక్టర్ షేక్ కలిషావలి, కరణం హనుమంతరావు, బాచిన రామారావు పాల్గొన్నారు.

పిండ ప్రధాన షెడ్డు ప్రారంభం

పంగులూరులోని చెరువు వద్ద నిర్మించిన పిండ ప్రధాన షెడ్డును డాక్టర్ బండారుపల్లి రమేష్ దంపతులు ప్రారంభించారు. ఈ షెడ్ నిర్మాణానికి పూర్తి ఆర్థిక సహాయం అందించారు. షెడ్ నిర్మాణంకు రోటరీ క్లబ్ సభ్యుల సహకారంతో చేశారు. చేయూతనిచ్చిన డాక్టర్ రమేష్ కుటుంబ సభ్యులకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

పౌష్టికాహారం కిట్లను అందిస్తున్న దాతలు

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

గర్భిణీ స్త్రీలు తీసుకునే పౌష్టికాహారంపైనే ఆరోగ్యవంతమైన సమాజం ఆధారపడి ఉందని రోటరీ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. రోటరీ కోశాధికారి కొత్త సుబ్బారావు సౌజన్యంతో పట్టణంలోని వివేకానంద కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని 50 మంది గర్భిణీలకు పౌష్టికాహారం కిట్లను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిట్టా శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు ఉపేంద్ర గుప్త, ఇ హరిబాబు, బుర్లె రామ సుబ్బారావు, జెవి కృష్ణారావు, ఎం సుధీర్ కుమార్, కొల్లా శ్రీనివాసరావు, ఎలోపి కుమార్, శివరామకృష్ణ, కోళ్లపూడి బాలాజీ, టి మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

చేనేతకు ప్రభుత్వం ప్రోత్సాహం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చీరాల

జాతీయ స్థాయిలో చీరాల ప్రాంత చేనేతకు గుర్తింపుగా 'కుప్పడం పట్టు చీర'కు ఓడిఓపీ జాతీయ అవార్డు లభించిన సందర్భంగా శాసన సభ్యులు కొండయ్య, కలెక్టర్ వెంకట మురళిని చేనేత ప్రతిని ధులు శనివారం సత్కరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. కుప్పడం పట్టు చీరకు జాతీయ గుర్తింపు, అవార్డు లభించడంతో చేనేత రంగం మరింత అభివృద్ధి కానుందని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. చీరాలలో నేత వస్త్రాల తయారీ ఎన్నో ఏళ్ల నుండి ఉందన్నారు. ఒక జిల్లా, ఒక ఉత్పత్తి కింద జాతీయ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుప్పడం చీరాల ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్పేందుకు బాపట్ల, చీరాల, ఓడరేవు, సూర్య లంక బీచ్‌ల వద్ద ఓడీఓపి స్టాల్స్ ఏర్పాటు చేయను న్నట్లు చెప్పారు. స్కానర్ ఏర్పాటు ద్వారా చీరాల కుప్పడం చీరల చరిత్ర తెలుసుకునేలా ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తామన్నారు. మండలం లోని దేవంగిపురిలో 26 ఎకరాల విస్తీర్ణంలోని చేనేత పార్కును ఎంఎస్ఎంఇగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుం దని తెలిపారు. చేనేత కార్మికుల ఆర్థిక అభివృద్ధికి ప్రభు త్వం కృషి చేస్తుందని శాసన సభ్యులు కొండయ్య అన్నా రు. చేనేత సొసైటీలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం చేనేత కళాకారులు, ప్రముఖులను సన్మానించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, వైస్‌చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొండయ్యను సన్మానిస్తున్న చేనేత ప్రతినిధులు

సమస్యలపై చర్చించి..పరిష్కరిద్దాం..: ఛైర్మన్

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలో పారిశుధ్య సమస్య ఉందని, దానిపై ప్రత్యేక దృష్టి పెట్టామని మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 33 వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య చర్చించి పరిష్కారానికి కృషి చేద్దామని అన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో తొలిసారి అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అజెండాలోని 54 అంశాల్లో ఒక అంశం మినహా 53 అంశాలను ఆమోదించారు. తొలుత జీరో అవర్ నిర్వహించారు. వార్డుల్లో సమస్యలు చర్చించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ గతంలో ఎన్నడు తమకు కౌన్సిల్‌లో మాట్లాడేందుకు వీలు లేకుండా పోయిందని, ప్రస్తుతం తాము వార్డు సమస్యలు స్వేచ్ఛగా చెప్పేందుకు నూతనంగా చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అవకాశం కల్పించారని అన్నారు. వార్డులో సమస్యలు అడిగి మరీ తెలుసుకోవడం ఎంతో అనందంగా ఉందని అన్నారు. 2003లో 40 అడుగుల రోడ్డును 60 అడుగుల రోడ్డుగా మారుస్తూ మాస్టర్ ప్లాన్ వచ్చిందని, అదే అమలు జరుగలేదని, అయితే ప్రస్తుతం దీనిని 100 అడుగులకు చేస్తూ మాస్టర్ ప్లాన్ రాబోతుందని, దానిని పునరాలోచించి ఉపసంహరించుకునేలా చూడాలని కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు కోరారు. మాస్టర్ ప్లాన్ అమలు రాష్ట్ర పాలసి అయినందున చట్టాన్ని గౌరవించాలని చైర్మన్ అన్నారు. నూతన చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్యను పలువురు కౌన్సిలర్లు సత్కరించారు. సమావేశంలో కమిషనర్ అబ్దుల్ రషీద్, రఘురాం, ఎఒ కిరణ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ మించాల సాంబశివరావు

'పుట్టంరాజు' దంపతులకు సత్కారం

ప్రజాశక్తి - అద్దంకి

విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి సతీమణి శైలజ పుట్టినరోజు సందర్భంగా సింగరకొండ నిత్య అన్నదాన బ్రాహ్మణ సత్రానికి రూ.5,500 విరాళం శనివారం అందజేశారు. అన్నదాన సత్రం అధ్యక్షులు ఆదిపూడి మోహనరావు, కోశాధికారి ధేనువకొండ సుబ్బారావు, పుట్టంరాజు రామకృష్ణ, గాదె సత్యనారాయణ తదితరులు పుట్టంరాజు దంపతులను ఘనంగా సత్కరించారు. నిత్య అన్నదాన బ్రాహ్మణ సత్రం ద్వారా యాత్రికులకు నిత్యం అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రాహ్మణ యాత్రికుల పట్ల సేవాభావంతో పనిచేస్తున్న సంస్థ వివాహాది శుభకార్యాలు నిర్వహించుటకు కూడా సదుపాయాలు కల్పిస్తున్నదని తెలిపారు.

పుట్టంరాజు దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

హైస్కూల్‌లో నమూనా ఎన్నికలు

ప్రజాశక్తి - పంగులూరు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు నమూనా ఎన్నికలు శనివారం ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సోమేపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవని అన్నారు. విద్యార్థులు ఇప్పటి నుండే ఎన్నికల విధానాన్ని తెలుసుకోవాలని కోరారు. అందుకు అనుగుణంగానే నమూనా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలకు హాజరైన 260 మంది విద్యార్థులు ఓటింగులో పాల్గొన్నట్లు తెలిపారు. పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు తమ స్నిప్పులు పట్టుకొని వరుస క్రమంలో ఓటింగులో పాల్గొన్నారు. ఈ ఓటింగులో నోటా కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. 10వ తరగతి ఆడపిల్లల్లో ఎక్కువ నోటా ఓట్లు వచ్చినట్లు ఓట్ల లెక్కింపు తరువాత ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులతో ప్రమాణం చేయించారు.

ఓటింగులో పాల్గొంటున్న విద్యార్థులు

మాట్లాడుతున్న గ్రామీణ బ్యాంక్ మేనేజర్ డి అశ్విని

'సురక్ష' బీమా ఎంతో ఉపయోగకరం

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఆర్థిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన సురక్షా పథకాలు ఎంతో ఉపయోగకరమని ఎపి గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ డి అశ్విని తెలిపారు. మండలంలోని నక్కలపాలెంలో ఎపి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో జనసురక్షా ప్రచార కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన (పిఎంఎస్‌బివై) 18 నుండి 70 ఏళ్ల వయస్సు కలిగిన ఎవరైనా రూ.20 ప్రీమియంతో రూ.2 లక్షల ప్రమాద బీమా పొందవచ్చని తెలిపారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై) 18నుండి 50 ఏళ్ల వయస్సు కలిగిన ఎవరైన రూ.436 ప్రీమియంతో రూ.2 లక్షల సహజ, ప్రమాద బీమా పొందవచ్చని తెలిపారు. అటల్ పెన్షన్ యోజన (ఎపివై) 18 నుండి 40 ఏళ్ల వయస్సు కలిగిన వారికి 60 ఏళ్ల తర్వాత నెలవారీ పెన్షన్ అందే విధంగా భవిష్యత్ భద్రత కోసం రూపొందించినట్లు తెలిపారు. బ్యాంక్ ఖాతా లేని వారు తక్షణమే జన్ ధన్ ఖాతా ప్రారంభించుకోవాలని సూచించారు. ఖాతాలు సక్రమంగా కొనసాగాలంటే తరచూ వాడాలని, సికెవైసి, ఇకెవైసి నవీకరణలు సమయానికి చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు జి కుమార్, జె అశోక్, ఎ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు సుందర్రావు

27న జవహర్‌కు అభినందన సభ

ప్రజాశక్తి - వేమూరు

ఎపి ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా కెఎస్ జవహర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఈనెల 27న గుంటూరు ఎసి కళాశాల్లో జరిగే అభినందన సభ జయప్రదం చేయాలని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి సుందర్రావు కోరారు. కెఎస్ జవహర్ అభినందన, ఆత్మీయ సత్కార సభలో మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, శాసన సభ్యులు నక్క ఆనంద్ బాబు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జంగం శ్యామ్ సన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావూరి వరప్రసాద్, నందిపాముల జైపాల్, దోనేపూడి ఆదం, బోరుగడ్డ రాంబాబు, పోకూరు సురేంద్ర పాల్గొన్నారు.

నూతన సైన్స్ ల్యాబ్ పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు

ఆధునీకరించిన సైన్స్ ప్రయోగశాల

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో ఆధునీకరించిన సైన్స్ ల్యాబ్, టైమ్స్ ల్యాబ్ విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సైన్స్ ఉపాధ్యాయులు నక్కా వెంకటేశ్వర్లు తెలిపారు. పాఠశాల హెచ్ఎం కర్ర అరుణ కుమారి చేతుల మీదగా ఆధునీకరించిన ప్రయోగశాలను శనివారం ప్రారంభించారు. ప్రయోగశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు నక్క వెంకటేశ్వర్లు, బేబీ, శ్రీనివాసరావు, కిషోర్ పరిశీలించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి మురళీమోహన్, ఎస్టేట్ బాబు, శివరామకృష్ణ, వెంకటస్వామి ఉన్నారు.

రూ.100 కోట్లతో హాస్టళ్ల భవన నిర్మాణం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులకు కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు చూసి ఓర్వలేకనే వైసిపి బ్లూ మీడియా అక్కసు వెళ్లగక్కుతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ మేరకు పత్రికలకు శనివారం ప్రకటన విడుదల చేశారు. వైసిపి హయాంలో విద్యార్థులకు కనీస సౌకర్యాలకు కల్పించిన పాపాన పోలేదని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే చరిత్రలో

ఎన్నడూ లేని విధంగా రూ.143 కోట్లతో హాస్టళ్లకు మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. ఈ పాటికే 80 శాతం పనులు పూర్తయ్యాయి. మరో రూ. 100 కోట్లతో నూతన హాస్టళ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు జిల్లాకొక ప్రత్యేక వైద్య అధికారిని నియమించినట్లు తెలిపారు. అనారోగ్యానికి గురైన విద్యార్థులను వారి ద్వారా మానిటరింగ్ చేస్తూ. వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మేలు చేస్తుంటే వైసిపి బ్లూ మీడియా బురద చల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలు చేయబట్టే జగన్ 11సీట్లకు పడిపోయారని మంత్రి విమర్శించారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

పేదల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

పేదల సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ తెలిపారు. మండలంలోని అమ్మనబ్రోలు బీసీ , ఎస్‌టి కాలనీల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటంటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసున్నారు ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు ఆ సమస్యలు పరిష్కారానికి కషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం కనపర్తి పంచాయతీ పరిధిలోని పల్లెపాలెంలో నిర్వహించిన శ్రీ పోతురాజు స్వామి కొలుపుల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమంలో చవటపాలెం ఎంపిటిసి ముప్పవరపు సుచిత్ర, టిడిపి మండల అధ్యక్షుడు తెళ్ళ మనోజ్ కుమార్, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ఇంటూరి శ్రీనివాసరావు క్లస్టర్ ఇన్‌చార్జి ఈదర వెంకటకష్టారావు, టిడిపి గ్రామ అధ్యక్షుడు గుడిపూడి రాజారావు , సొసైటీ చైర్మన్ మారెళ్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

డిఇఒ కార్యాలయం ఎదుట
ఉపాధ్యాయుల నిరసన

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు జరిగి రెండు నెలలు గడిచినా ఉపాధ్యాయుల క్యాడర్ స్ట్రెంత్, పొజిషన్ ఐడీలు రాకపోవడం వల్ల జీతాలు నిలిపి వేయడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో డిఇఒ కార్యాలయం ఎదుట శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై, గౌరవాధ్యక్షుడు ఎస్. రవి మాట్లాడుతూ, జీతాల జాప్యం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఇఎంఐలు చెల్లించలేక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలన్నారు. ఖాళీగా ఉన్న సుమారు 600 ఎస్‌జిటి పోస్టుల్లో తాత్కాలికంగా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. యోగ ఆంధ్ర, లీడర్‌షిప్ ట్రైనింగ్‌లు, పాటో, వీడియోల అప్లోడ్‌లు, మొక్కల పెంపకం, గూగుల్ షీట్లు, రైస్ రిపోర్టులు, బయోమెట్రిక్ లాగిన్ బాధ్యత వహించాల్సిన పరిస్థితులు బోధనకు అడ్డంకి మారుతున్నట్లు తెలిపారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సహాధ్యక్షురాలు జి. ఉమామహేశ్వరి, కోశాధికారి , జిల్లా కార్యదర్శులు సిహెచ్. ప్రభాకరరెడ్డి, కె.వెంకయ్య, మండలాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లీజు విధానం రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

నిరసన తెలుపుతున్న నాయకులు

ఆర్‌టిసి ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు లీజుకు విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వ రంగ ఆస్తులు కార్పొరేట్లకు అప్పగించే చర్యలు ఉపసంహరించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఆర్‌టిసి, ప్రభుత్వ రంగ ఆస్తులు కార్పొరేట్లకు అప్పగించే చర్యలను వ్యతిరేకిస్తూ, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో వద్ద శనివారం నిరసనతెలిపారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ డిపో కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డిపో నాయకుడు ఎస్‌కె.మీరావలి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎం. అయ్యప్ప రెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ ఆర్‌టిసి లాంటి ప్రజా సేవా రంగ సంస్థను ప్రభుత్వమే బాధ్యతగా నిర్వహించాల్సిన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఆర్‌టిసి స్థలాలను లీజు పేరుతో కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. సిఐటియు నగర కార్యదర్శి టి. మహేష్, ఎస్‌డబ్ల్యుఎఫ్ రీజినల్ కార్యదర్శి పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ కొత్తగా ప్రవేశపెడుతున్న విద్యుత్ బస్సులు, ఆర్‌టిసి భవనాలు, ఖాళీ స్థలాలు ప్రభుత్వ నియంత్రణలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్ష కార్యదర్శులు యు. హరిబాబు, కె. వెంకటేశ్వర్లు, తంబి శ్రీనివాసులు, జి. రమేష్, ఎస్. వీరాస్వామి, ఆర్. జగన్, మోహన్ రావు, కె. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే..

విద్యార్థికి గాయాలు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఆసుపత్రిలో విద్యార్థి తల్లిని పరామర్శిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

శింగరాయకొండలోని ఎస్‌పి బాలుర హాస్టల్ విద్యార్థి అగ్ని ప్రమాదానికి గురికావడం అధికారుల పర్యవేక్షణ లోపమేనని ఎస్ఎఫ్ఐ ఆరోపించింది. రాత్రి సమయంలో విద్యార్థులు చెత్తకు నిప్పంటించి చుట్టూ చేరి ఆటలాడుతుండగా 8వ తరగతి విద్యార్థి స్వర్ణ ఆంజనేయులు ప్రమాద వశాత్తు గాయపడిన సంగతి విదితమే. గాయపడిన విద్యార్థిని సాంఘిక సంక్షేమశాఖమంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరంజనేయ స్వామి, డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్ శనివారం పరామర్శించారు. మెరుగైన చికిత్స కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆంజనేయులును ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరాస్వామి,ఉపాధ్యక్షుడు కె.విజయ్, ఒంగోలు నగర కార్యదర్శి ఆనంద్ పరామర్శించారు. విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఘటనకు సంబంధించిన అంశాలను వారు మీడియాకు విడుదల చేశారు. విద్యార్థికి ప్రాణాపాయం తప్పినప్పటికీ, ఈ ఘటన ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న నిర్లక్ష్యాన్ని బయటపెడుతోందని ఆరోపించారు. వార్డెన్ లేకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలోని 81 ఎస్‌సి హాస్టళ్లలో కేవలం 57 హాస్టళ్లకే రెగ్యులర్ వార్డెన్లు ఉన్నారన్నారు. ప్రమాదం జరిగిన శింగరాయకొండ హాస్టల్‌కి కూడా రెగ్యులర్ వార్డెన్ లేరని. ఒంగోలు హాస్టల్ వార్డెన్ ఇక్కడ ఇన్‌చార్జిగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. రెండు హాస్టళ్ల మధ్య దూరం సుమారు 35 కిలోమీటర్లు, దీంతో పర్యవేక్షణ పూర్తిగా దెబ్బతింటోందని పేర్కొన్నారు. ఎఫ్‌ఆర్ఎస్ బయోమెట్రిక్ విధానం వల్ల వార్డెన్లపై అదనపు భారం పడుతోందని ఆరోపించారు. కేవలం వార్డెన్లే కాకుండా కుక్, కామాటి, వాచ్‌మెన్ పోస్టులు కూడా అనేక హాస్టల్స్‌లో ఖాళీగా ఉన్నాయని తెలిపారు. గాయపడిన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న వార్డెన్, కుక్, వాచ్‌మెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 7న విజయవాడలోని విద్యుత్ సౌధ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు జిల్లాలోని విద్యుత్ ఉద్యోగులు పెద్దఎత్తున తరలిరావాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు డి. సూరిబాబు తెలిపారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీ ఇంత వరకూ అమలు కాలేదన్నారు. ప్రమాదాల్లో మతి చెందిన కార్మికులకు తెలంగాణ తరహాలో కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. గాయపడిన కార్మికులకు రిస్క్ అలవెన్స్, వైద్యం, సెలవులుతో సహా నష్టపరిహారం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు జివి.కొండారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. .

విద్యా సంస్కరణలపై అవగాహన

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యా మండలి చేపట్టిన తాజా విద్యా సంస్కరణలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు ఒంగోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం అవగాహన సదసు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఎ. సైమన్ విక్టర్, ఇంటర్ విద్యాధికారి కె. ఆంజనేయులు మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం నుంచి మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం నూతన సిలబస్ అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. మ్యాథ్స్ ఎ, బి పేపర్లుగా విభజించగా, బోటనీ మరియు జువాలజీని కలిపి బయాలజీగా రూపొందించినట్లు తెలిపారు. ఇతర ఎంపిక సబ్జెక్టులలో కూడా కొత్త కాంబినేషన్లు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. సిలబస్ మార్పులకు అనుగుణంగా ప్రశ్నపత్రాలను తయారు చేస్తారని తెలిపారు. ఈ మార్పులపై విద్యార్థులు, తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి కళాశాల ప్రచారం చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లాలోని 189 జూనియర్ కళాశాలల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వినోద్ కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

వినోద్ కుమార్‌కు అభినందనలు

ప్రజాశక్తి -మద్దిపాడు

వైసిపి ఎస్‌సి సెల్ జనరల్ సెక్రటరీగా నియమితుడైన దుడ్డు వినోద్ కుమార్‌కు పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. ఆయన స్వగ్రామమైన అన్నంగిలో పలువురు నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినోద్ కుమార్ మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని ఆకాంక్షించారు. వినోద్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర వైసిపి మహిళా జనరల్ సెక్రటరీ సన్నపురెడ్డి రవణమ్మ, వెల్లంపల్లి మాజీ సర్పంచి జయమ్మ, కొలసనకోట మాజీ సర్పంచి డొక్కా సింగయ్య, వైసిపి సీనియర్ నాయకురాలు మస్తానమ్మ తదితరులు ఉన్నారు.

చెక్కుల తిరస్కరణతో సగం నష్టం

ప్రజాశక్తి - యద్దనపూడి

గనిపిశెట్టి బాపారావు
చిమటవారిపాలెం

మండలంలోని చింటావారి పాలెంకు చెందిన కౌలు రైతు గనిపిశెట్టి బాపారావు తాను రెండె కరాలు కౌలుకు తీసుకొని నల్లబర్లీ చేశానని, ఎకరం రూ.30 వేల చొప్పున కౌలు చెల్లించినట్లు తెలి పారు. ఈ ఏడాది దిగుబడి 13 కింటాలు వచ్చిందని తెలి పారు. తాను కొనుగోలు కేంద్రానికి పొగాకు తీసుకెళితే నాలుగు చెక్కులు రూ.5వేలకు, ఆరు చెక్కులు రూ.9వేల చొప్పున, రెండు చెక్కులు రూ.6వేల చొప్పున కొనుగోలు చేశారని తెలిపారు. ఒక చెక్కు తిరస్క రించారని తెలిపారు. తనకు ఎకరానికి రూ.లక్ష వరకు ఖర్చు అయ్యిందని తెలిపారు. ప్రస్తుతం పొగాకు అమ్మగా రూ.90వేలు మాత్రమే వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతు కార్డు తీసుకోలేదని చెప్పారు. ప్రతి ఏటా ఏదో విధంగా నష్టపోతున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా తమ గ్రామంలోని పొలాలకు రూ.25 వేల వరకు కౌలు ఉందని చెప్పారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కౌలు రైతులకు కూడ బ్యాంకు ఋణ సౌకర్యం కల్పించాలని అన్నాడు. తనకు వ్యవసాయం తప్ప మరేపని తెలియదని చెప్పాడు. గిట్టుబాటు ధర కల్పించకపోతే రైతులు వ్యవసా యం చేసే పరిస్థితి లేదని నిరుత్సాహం వ్యక్తం చేశారు.

సర్పంచ్‌పై దాడి అవాస్తవం : సిఐ

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని దగ్గుబాడు సర్పంచి రాగూర్‌పై తాను దాడి చేయలేదని ఇంకొల్లు సిఐ వైవి రమణయ్య 'ప్రజాశక్తి'కి శనివారం తెలిపారు. రౌడీ షీట్‌లో ఉన్న వారికి ప్రతి శనివారం కౌన్సిలింగ్ జరుగుతుందని తెలిపారు. ఆ నేపథ్యంలో రాగూర్ రెండుసార్లు హాజరు కాలేదని, దానిపై వివరణ తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చి పంపినట్లు చెప్పారు. సర్పంచి రాగూర్‌పై గతంలో అనేక కేసులు ఉన్నాయని, దానితోపాటు రౌడీషీట్ ఉన్నదని, అలాంటి వారిని ప్రతి శనివారం ఆయా పోలీసు స్టేషన్లకు పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. వారు మారడానికి అవకాశం ఇస్తామని తెలిపారు. అలా మారిన వారికి రౌడీషీట్ తొలగిస్తామని వివరణ ఇచ్చారు. అంతేగాని సర్పంచ్‌పై తాను ఎటువంటి దాడి, దుర్భాషలు ఆడలేదని తెలిపారు.

ఎస్‌ఐని మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైనీ ఎస్‌ఐ అనూష

ట్రైనింగ్ ఎస్‌ఐగా అనూష

ప్రజాశక్తి - చిన్నగంజాం

స్థానిక పోలీసు స్టేషన్‌లో ట్రైనింగ్ ఎస్‌ఐ సిహెచ్ అనూష శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ రమేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేశారు. మండలంలో సమస్యాత్మకమైన గ్రామాల కేస్ స్టడీ, తదితర వివరాల గురించి సూచనలు చేశారు.

హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని పేటేరులో ఈ నెల 17న చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రం వద్ద 25ఏళ్ల వయస్సుగల వ్యక్తి హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు సీఐ మల్లికార్జు నరావు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెళ్లడిం చారు. నిజాంపట్నం మండలం కూచిన పూడికి చెందిన ముద్దాయిలైన గున్నం వెంకటేశ్వర్లు, అదే గ్రామానికి చెంది ప్రస్తుతం తెనాలిలో ఉంటున్న గుజ్జం వరదయ్యను అరెస్టు చేసినట్లు తెలిపారు. ముద్దాయిలు మృతుడిని చంపడానికి ఉపయోగించిన పగిలిన గాజు సీసాను స్వాధీనం చేసుకున్న ట్లు తెలిపారు. మద్యం తాగే విషయంలో జరిగిన గొడవలో ముద్దాయిలు మృతుడిని చంపినట్లుగా నేరం అంగీకరించా రని తెలిపారు. మృతుని పేరు శ్రీను అని తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు. కోర్టులో హాజరు పర్చగా 15 రోజులు రిమాండ్ విధించారని తెలిపారు.

చోరీ కేసులో నిందితుల అరెస్టు

రూ.10 లక్షలు విలువైన వెండి, బంగారం స్వాధీనం

ప్రజాశక్తి - కర్లపాలెం

దొంగలను అరెస్టు చేసిన పోలీసులు

ఇళ్లలో దొంగతనానికి పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారు దొంగలించిన బంగారం, వెండి నగలను స్వాధీనం చేసుకున్నట్లు బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టుబడిన నిందితుల వివరాలు సీఐ హరికృష్ణతో కలిసి వివరిం చారు. కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెంకు చెందిన పిట్టల పెద్ద వెంకటరెడ్డి ఆర్ఎంపి వైద్యునిగా పని చేస్తారని, ఈనెల 17న నివాస యజమానులైన పిట్ల పెద్ద వెంకటరెడ్డి, భార్య విజయలక్ష్మి పాండిచ్చేరి లోని వారి కూతురు వద్దకు వెళ్లారని అన్నారు. 21న ఇంటి వెనక తలుపులు తెరుచుకుని ఉండడాన్ని గమనించిన ఆయన తమ్ముడు పాండిచ్చేరిలో ఉన్న పెద్ద వెంకటరెడ్డికి సమాచారం చెప్పారని అన్నారు. ఫిర్యాదు దారుని కుమారుడు 22న ఇంటి ప్రధాన తలుపు తెరిచి లోపలికి వెళ్లి చూడగా బెడ్ రూంలోని ఇనుప బీరువా లాకర్ ఓపెన్ చేసి అందులోని బంగారం, వెండి, రూ.5వేల నగదు గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలిం చారని పిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుని పిర్యాదు ఆధారంగా ఎస్సై తుషార్ డూడి ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి సీఐ హరికృష్ణ విచారణ చేపట్టారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అన్నీ కోణాల్లో కేసు దర్యాప్తు చేశారని అన్నారు. దొంగతనానికి పాల్పడిన రాజమండ్రి జిల్లా కొల్లమూరు గ్రామం ఎయిర్ పోర్టు రోడ్డుకు చెందిన ధన దివ్య శేఖర్, బాపట్ల మండలం మరుప్రోలువారి పాలెంకు చెందిన మరుప్రోలు నాగేందరరెడ్డి, రాజమండ్రి పుల్లాతి వీధికి చెందిన లంక హర్షవర్ధన్ బాపట్ల పట్టణంలో ఈనెల 25న అనుమానస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. తామే చోరీకి పాల్పడ్డామని విచారణలో అంగీకరించారని, వారి వద్ద ఉన్న రూ.10లక్షల విలువైన బంగారం, వెండి, నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరుస్తున్నట్లు చెప్పారు. కేసును ఎంతో చకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్టు చేసి కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని, సీఐ హరికృష్ణను ఎస్పీ అభినందించినట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే తక్షణమే సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్లలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మత్తు పానీయాలు, డ్రగ్స్, మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కుటుంబ వ్యవస్థ పైనే గాక సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఎక్సైజ్ అధికారి బి వెంకటేశ్వర్లు అన్నారు. పిట్టలవానిపాలెం మండలంలోని కెవిఆర్, కెవిఆర్ అండ్ ఎంకెఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మద్యపాన నిర్మూలనకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పీటి వల్ల కలిగే అనర్థాలు గ్రామాల్లో వివరించాలని చెప్పారు. ఎక్సైజ్ సిఐ పి గీతిక మాట్లాడుతూ డ్రగ్స్‌ను తరిమేద్దాం, ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు స్వల్పనిడివి దృశ్య చిత్రం ప్రదర్శన ద్వారా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సైన్స్ జిల్లా అధికారి ఎండి సాదిక్, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి జె రాజా దేబోర, పి సందీప్, పి శ్రీమన్నారాయణ, కళాశాల ప్రిన్సిపల్ పి శివప్రసాద్, కళాశాల చైర్మన్ పాల్గొన్నారు.

వేమూరు : యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సిఐ రవి సూచించారు. బిఆర్‌కె ఐటిఐ కళాశాల్లో విద్యార్థులు, యువతకు మత్తు పదర్థాల నియంత్రణపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు.

దేవాదాయ భూములకు కౌలు వేలం

ప్రజాశక్తి - పంగులూరు

రామకూరులో కౌలు వేలం జరుగుతున్న దృశ్యం

మండలంలోని రామకూరులో గల రామలింగేశ్వర స్వామి దేవుడి మాన్యం భూముల కౌలు వేలం శనివారం నిర్వహించినట్లు దేవాలయ కార్య నిర్వహణ అధికారి కెవి సుబ్బారావు తెలిపారు. సర్వే నెంబర్ 136లోని 12 ఎకరాల మెట్టభూమి ఒక సంవత్సరం కౌలుకు గ్రామా నికి చెందిన వెంపరాల శేషగిరి రూ.65 వేలకు దక్కించు కున్నారు. ఇదే భూమి గతేడాది రూ.75 వేలు పలికింది. ఈ సంవత్సరం దేవస్థానం ఈ భూమిలో రూ.10వేలు నష్ట పోయినట్లు తెలిపారు. అదే దేవాలయానికి చెందిన సర్వే నెంబరు 149లోని 8.31 ఎకరాల మెట్ట భూమిని గ్రామానికి చెందిన జరుగుల బంగారయ్య మూడేళ్ల కౌలుకు రూ.73వేలకు దక్కించుకున్నారు. గతేడాది ఇదే భూమి రూ.43 వేలు పలికింది. గతేడాదితో పోల్చుకుంటే రూ.30 వేలు అదనంగా కౌలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అద్దంకి ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు చందలూరులో మంత్రి గొట్టిపాటి పర్యటన

ప్రజాశక్తి - పంగులూరు

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని చందలూరులో ఆదివారం పర్యటించను న్నట్లు చందలూరు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముర కొండ సుబ్బారావు శనివారం తెలిపారు. తొలుత సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొం టారని తెలిపారు. ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమం ప్రజలకు వివరిస్తారని తెలిపారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటారని తెలిపారు. గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. చందలూరు సొసైటీ అధ్యక్షులు బెల్లంకొండ శ్రీధర్ బాబు, సభ్యులు వట్టెం శేషయ్య, మాగులూరి సుబ్బారావు ప్రమాణ స్వీకారంలో పాల్గొంటారని తెలిపారు. జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో రూ.35 లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్‌కు భూమి పూజ చేస్తారని తెలిపారు.

కార్గిల్ అమరులకు నివాళులర్పిస్తున్న మాజీ సైనిలు

కార్గిల్ అమరవీరులకు ఘన నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

కార్గిల్ విజయ్ దివస్ విజయోత్సవ వేడుకలు రాష్ట్ర మాజీ సైనిక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్గిల్ విజయ్ దివస్ సంద ర్భంగా పట్టణంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనం తరం అక్కడి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు మాజీ సైనిక ఉద్యోగులు జాతీయ పతాకాలు చేతబూని భారత్ మాతాకు జేజేలు పలుకుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద కార్గిల్ అమరవీరులు, చందోలుకు చెందిన హాజీ భాష, నిజాంపట్నంకు చెందిన మస్తాన్‌వలి చిత్రప టాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ 1999లో పాకిస్తాన్ ఆర్మీ దుర్మార్గంగా ఆక్రమించుకున్న భారతదేశ భూ భాగాన్ని వీరోచిత పోరాటంలో వందల మంది సైనికులు తమ ప్రాణాలు అర్పించారని అన్నారు. వేల మంది పాకిస్తానీయు లను మట్టుబెట్టి కార్గిల్ కొండ ప్రాంతంలోని భారత భూ భాగాన్ని తిరిగి కైవసం చేసుకున్న రోజు 1999 జులై 26న దేశ వ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నట్లు తెలిపారు. కార్గిల్ అమరవీరులకు జోహార్లు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల కుటుంబ సభ్యులను గౌరవించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమం లో మాజీ సైనిక ఉద్యోగుల అసోసియేషన్ బాపట్ల అధ్యక్షు లు పుట్టా ఆదిశేషారెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి షేక్ మొహినుద్దీన్, సంయుక్త కార్యదర్శి పీటా సారధి, కోశాధికారి పువ్వాడ యల్లమంద, బీఎస్పీ అధ్యక్షుడు గుదే రాజారావు పాల్గొన్నారు.

శ్రీనివాసరావుకు నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు

సిపిఐ (ఎంఎల్) నేత శ్రీనివాసరావు మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, ఏఐఎఫ్టియు (న్యూ) నాయకులు, సిపిఐ(ఎంఎల్) ప్రాంతీయ నాయకులు దొంతి శ్రీనివాసరావు చెరుకుపల్లి మండలం రాజోలులో శనివారం మృతి చెందారు. ఆయన మృతదే హాన్ని భట్టిప్రోలులో నివాసం ఉంటున్న ఆయన రెండవ కుమారుడైన సూర్యనారాయణ నివాసానికి తరలించి అంత్య క్రియలు నిర్వహించారు. శ్రీనివాసరావుకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. కామ్రేడ్ శ్రీనివాసరావు చిన్ననాటి నుంచి అమరజీవి కామ్రేడ్ కస్తూరి కుటుంబరావు ప్రభావం తో సొంత బాబాయి కమ్యూనిస్టు నాయకులు, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో గుర్తింపు పొందిన చేనేత కార్మిక నాయకు లు కామ్రేడ్ దొంతి నాగయ్య, కామ్రేడ్ గంట సీతారామయ్య, కామ్రేడ్ ముత్తిరెడ్డి శ్రీరాములు నాయకత్వంలో పనిచేశా సారు. చిన్ననాడే కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొందారు. చేనేత కార్మికుల, రైతు కూలీల, పీడిత ప్రజల సమస్యల కోసం పనిచేసిన శ్రీనివాసరావు నిర్బంధ కాలంలో జైలు జీవితాన్ని గడిపారు. చివరి వరకు నిరంతర ప్రజా ఉద్యమా ల్లో కొనసాగారు. ఆయన మృతి పట్ల సిపిఐ (ఎంఎల్), ఎఐఎఫ్టియు(న్యూ) నాయకులు నివాళులర్పిస్తూ సంతాపం ప్రకటించారు. రైతుకూలి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మండవ శోభారాణి, ఎంఎస్ నాగరాజు, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మర్రివాడ వెంకట్రా వు, కూరపాటి కోటేశ్వరరావు, కౌతరపు సీతారామయ్య, ఒపిడిఆర్ రాష్ట్ర నాయకులు వి హనుమంతరావు, సిపిఐ జిల్లా నాయకులు గొట్టుముక్కల బాలాజీ, ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కొడాలి రామ కోటేశ్వరరావు, కె పార్థ సారధి తదితరులు నివాళులర్పించారు.

ప్రజాశక్తి
ఆదివారం 27 జులై 2025

పేదరిక నిర్మూలనకు మార్గదర్శకులు కీలకం

ప్రజాశక్తి - చీరాల

'పి4' పథకం ద్వారా గుర్తించిన బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తెచ్చేలా ఆర్థిక చేయూత అందించాలని కలెక్టర్ జె వెంకట మురళి కోరారు. పి4, సూర్యఘర్, చేనేతల అభివృద్ధి అంశాలపై నియోజకవర్గం స్థాయి సమీక్ష సమావేశం మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఒక జిల్లా ఒక ఉత్పత్తి కింద 'కుప్పడం పట్టు చీరల'కు జాతీయస్థాయి అవార్డు లభించడంతో కలెక్టర్ వెంకట మురళి, శాసన సభ్యులు కొండయ్య చేనేత కళాకారులను సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డు అందుకున్న కలెక్టర్‌ను శాసన సభ్యులు, చేనేత కార్మికులు ఘనంగా సన్మానించారు. చేనేత కళాకారుల నైపుణ్యంతోనే కుప్పడం చీరలకు జాతీయస్థాయి అవార్డు లభించిందని అన్నారు. ఈ అవార్డును చేనేత కళాకారులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. మెప్మా పరిధిలోని 30 డ్వాక్రా సంఘాలకు రూ.6 కోట్ల రుణాలు, వెలుగులోని 40 డ్వాక్రా సంఘాలకు రూ.7 కోట్ల రుణాలు చెక్కుల రూపంలో పంపిణీ చేశారు. సమావేశంలో చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ ఎం సాంబశివరావు, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, సిపిఓ షాలెంరాజు, చేనేత జౌళి శాఖ ఎడి రఘునంద, చేనేతల ప్రతినిధి శిద్ది బుచ్చేశ్వరరావు పాల్గొన్నారు.

వేటపాలెం : ఆర్థిక చేయూత అందిచటమే పి4 లక్ష్యమని ఎంపిడిఓ మెడబలిమి రాజేష్ బాబు అన్నారు. మండలంలోని కొత్తపేట పంచాయతీలో పి4పై శనివారం గ్రామసభ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పి4 ద్వారా పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులను ఎంపిక చేసిందని చెప్పారు. క్షేత్రస్థాయిలో సచివాలయాల సిబ్బంది నిరుపేద కుటుంబాలను గుర్తించి ప్రజా బాగాస్వామ్యంతో ఆర్థిక చేయూత అందించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ అన్నం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య, కలెక్టర్ జెవి మురళి

పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తున్న చైర్మన్ సాంబశివరావు

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని పారిశుద్ధ్య సమస్య అవగాహన చేసుకుని పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ అధికారులు సమస్య పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. 31వ వార్డు కౌన్సిలర్ సల్లూరి సత్యానందంతో కలిసి ఆయన డ్రైనేజీ, శుభ్రతా పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు పారిశుద్ధ్య లోపాలతో ఇబ్బందులు పడకూడదని అన్నారు. డ్రైనేజీలో చెత్త తొలగింపు, శానిటేషన్ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించబోమని అన్నారు. ప్రతి వార్డులో ఉదయాన్నే పర్యటించి ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తానని అన్నారు. చెత్త ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్, ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని అన్నారు. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. డ్రైనేజీ పైపులైన్లు లీక్ అవుతున్న ప్రాంతాలను గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు.

వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకుంటున్న అధికారులు

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం

ప్రజాశక్తి - రేపల్లె

పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె సాంబశివరావు పేర్కొన్నారు. పట్టణంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మే షాపులపై శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టన్నుల కొద్ది ప్లాసిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. వాటిని శాస్త్రీయంగా తిరిగి వినియోగించుకునే అవకాశం లేకపోవడం సమస్యగా మారుతోందన్నారు. ప్లాసిక్ వ్యర్థాలు భూమిలో కలవడానికి 500ఏళ్లు పడుతుందని అన్నారు. వర్షాలు పడితే నీటితో కలిసి కాలువల ద్వారా సముద్రంలో చేరుతున్నాయని అన్నారు. పర్యావరణం, సముద్ర జలాలు కలుషితం అవుతున్నందున సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించాలని నిర్ణయించామని అన్నారు. పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నయంగా జూట్ కవర్లు వినియోగించుకోవాలని పర్యావరణం కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరి ఇన్స్‌పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు పాల్గొన్నారు.

ఏడాది పాలనలో ఒరిగిందేమీ లేదు

ప్రజాశక్తి - బాపట్ల

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి ఎద్దేవా చేశారు. పిట్టలవానిపాలెం మండలం గోకరాజు నల్లిపోయిన వారి పాలెంలో నిర్వహించిన 'బాబు షఉరిటి, మోసం గ్యారంటీ' రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సిఎం చంద్రబాబు మాటలు విని ప్రజలు మోసపోయారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఉచితంగా పంపిణీ చేసే 3 సిలిండర్లు మొక్కుబడిగానే ముగించారని అన్నారు. నిరుద్యోగ భృతి సంగతి ఏమైందన్నారు. ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. పారిశ్రమకంగా బాపట్ల ఏమాత్రం అభివృద్ధి చెందనప్పటికీ కనీసం వైద్య కళాశాల ద్వారానైన యువతకు ఉపాధి అవకాశాలతో పాటు ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా వైద్యం చేయించుకునే అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. బాపట్ల అభివృద్ధిలో వైద్య కళాశాల కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అంతటి ప్రాజెక్టును విస్మరించి పాలకపక్షం కాలం గడిపేస్తుందని అన్నారు. స్థానిక నాయకుల పదవీకాలం పూర్తయ్యాక బాపట్లకు ఇది చేశామని చెప్పుకునే పరిస్థితి ఉండదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సీతారామరాజు, లీలా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రచ్చబండ కార్యక్రమంలో కోన రఘుపతి

అదవి పల్లిపాలెంలో వైసీపీ రచ్చబండ

మండలంలోని అడవిపల్లి పాలెంలో వైసిపి ఎంపీపీ చన్నిపోతుల హరి బాబు ఆధ్వర్యంలో వైసిపి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య , ఎఎంసి మాజీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కటికల యెహోషువ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని విప్పర్లవారిపాలెంలో ఇంటింటి చెత్త సేకరణ జరుపుతున్న తీరును ఎంపిడిఓ బి సింగయ్య శనివారం పరిశీలించారు. కాలువ గట్టున అధికపరిమాణంలో చెత్త పేరుకు పోవడాన్ని గమనించి వెంటనే తొలగించాలని కార్యదర్శికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోగలిగితే మన ఆరోగ్యంతో పాటు ఇతరుల ఆరోగ్యం కూడా కాపాడ కలిగే వారు అవుతారని అన్నారు. నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. చెత్త సేకరణపై గ్రామంలో అవగాహన కల్పించాలని అన్నారు. రెండు రోజులకొకసారి ప్రతి ఇంటి నుండి చెత్త విధిగా సేకరించాలని క్లాప్ మిత్రకు సూచించారు.

ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - వేటపాలెం

ఆడపిల్లలు ఇంటా, బయట అప్రమత్తంగా ఉండాలని చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఇంచార్జ్, ఒన్ టౌన్ ఎస్ఐ హరిబాబు సూచించారు. ఎస్సై తుషార్ డూడి ఆదేశాల మేరకు డిఎస్సీ మోయిన్ సూచనలతో మండలంలోని రామానగర్‌లోని శ్రీ వివేక హై స్కూల్ నందు డ్రగ్స్, ర్యాగింగ్, సైబర్ నేరాలపై శనివారం అవగాహన కల్పించారు. ప్రతి మహిళ తన ఫోన్‌లో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్ లైన్ నెంబర్లను విద్యార్థులకు నోట్ చేయించారు. అనంతరం కానిస్టేబుల్ సునీత గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి డెమో నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వి సుబ్బారావు, శక్తి బృందం సభ్యులు ధనలక్ష్మి, లోకేష్, సుబ్బారావు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

గర్భిణీ స్త్రీలు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సిహెచ్‌సి వైద్యులు డాక్టర్ సౌమ్య తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని దేవరపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో 14 మంది గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం శనివారం అందజేశారు. రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. 14 మంది గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ఒక్కొక్కరికి రూ.1200 విలువైన పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, ఎజిఎన్ శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, కోటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అడుసుమల్లిలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - పర్చూరు

రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో భాగమైన డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి, ఎయిడ్స్ (దిశా) ప్రతినిధులు మండలంలోని అడుసుమిల్లిలో పర్యటించారు. 104 వైద్య బృందం సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ ప్రచారంలో డాక్టర్ గౌతమ్, ఐసిటిసి షంషీర్ కౌన్సిలర్ సాధారణ ప్రజలు, వనరబుల్ జనాభా 12 మందికి హెచ్ఐవి, సిఫిలిస్, హెపటైటిస్ బి, సి పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ హెల్త్ కాంపెయిన్‌లో ల్యాబ్ టెక్నీషియన్ హరీష్ తోపాటు స్థానిక ఎంఎంసిటిఐ ఎన్జీఓ సిబ్బంది, ఎస్ఎం రమాదేవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రగడ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కొండయ్య

చిరస్మరణీయులు 'ప్రగడ'

ప్రజాశక్తి - చీరాల

చేనేత ఉద్యమకారులు, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై అహర్నిశలు పోరాడి, రాజకీయ రంగంలో ఎందరికో ఆదర్శంగా నిలిచిన ప్రగడ కోటయ్య సేవలు చిరస్మరణీయమని శాసన సభ్యులు కొండయ్య అన్నారు. ప్రజాబంధు పగడ కోటయ్య జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో కోటయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్దనరావు, మునిసిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, డిఈ రఘురాం పాల్గొన్నారు.

అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లిన కారు

కారు అదుపు తప్పి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - అమృతలూరు

సరదాగా విహారయాత్రకు సూర్యలంక బీచ్‌కి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో కారు అదుపు తప్పి కాలువలోకి దూసుకు వెళ్లింది. ఘటనలో ఒకరు మృతి చెందారు. విజయవాడకు చెందిన ఏడుగురు యువకులు సూర్యలంక బీచ్‌కి వెళ్లి తిరిగి వస్తున్నారు. మండలంలోని ప్యాపరు, యలవర్రు గ్రామాల మధ్య కారు అదుపు తప్పి పక్కనున్న పంట కాలువలోకి దూసుకెళ్ళింది. కాలువలో నీరు ఉండటంతో కారులో నుండి ఆరుగురు యువకులు అద్దాలు పగలగట్టుకుని బయటపడగా పవన్ అనే యువకుడు మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న డిఈ మస్తానరావు

లో ఓల్టేజి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి - పంగులూరు

మండల కేంద్రమైన పంగులూరులో లో ఓల్టేజీ సమస్య పరిష్కారమైనట్లు అద్దంకి డిఇ నల్లూరి మస్తానరావు తెలిపారు. స్థానిక స్టేట్ బ్యాంక్ ఎదురు, చిన్న మల్లవరం రోడ్డులో, ఎన్‌సి కాలనీలో ఒక్కొక్క చోట ఒక్కొక్క ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా గ్రామంలో లో ఓల్టేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ సిఫార్సుతో రూ.20 లక్షలతో 3 ఫేస్ 100 కెవిఎ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. ఇకనుండి గ్రామంలో లో ఓల్టేజీ సమస్య ఉండదన్నారు. గతంలో వర్షాలు సమయం తోపాటు, వేసవిలోనూ లో ఓల్టేజీతో విద్యుత్ ఉపకరణాలు కాలిపోయి గ్రామంలో ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం అలాంటి సమస్యలు తొలగిపోతాయని తెలిపారు. కార్యక్రమంలో డిఇ ముప్పాళ్ళ దామోదరం, జెఈ అంజనేయులు, తెలుగుదేశం మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, జాగర్లమూడి సుబ్బారావు పాల్గొన్నారు.

హామీల అమలుకు కట్టుబడి ఉన్నాం

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్

ప్రజాశక్తి-కొనకనమిట్ల : హామీల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2026 సంవత్సరం చివరి నాటికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి పశ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్ తెలిపారు. మండల పరిధిలోని చినమనగుండం గ్రామంలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాలలో చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ మోరబోయిన మూరబోయిన బాబూరావు, మాజీ కన్వీనర్లు వరికూటి వెంకటరామిరెడ్డి, కనకం నరసింహం, పొదిలి ఎఎంసి ఉపాధ్యక్షులు పందిటి తిమోతి, మండల ఉపాధ్యక్షులు

మాట్లాడుతున్న కార్మికశాఖ మంత్రి సుభాష్

కోనంకి సాల్మన్, గొట్లగట్టు సర్పంచి పెరికె సుఖ్‌దేవ్, కాట్రగుంట మాజీ ఎంపిటిసి కందెర నాసరయ్య, మాజీ సర్పంచి కె.కోటేశ్వరరావు, బీసీ సెల్ నాయకులు అంకాల రోశయ్య, నాయకులు కుందూరు కాశిరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేష్ రాహుల్, దేవిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మువ్వ కాటమరాజు, భీమాంజనేయరెడ్డి, పి.వెంకటేశ్వర్‌రెడ్డి, కథమ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మంత్రి స్వామి పరామర్శ

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం, వసతుల కల్పన, ఆరోగ్యం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శుక్రవారం రాత్రి శింగరాయకొండ బాలుర వసతి గృహంలో ప్రమాదవశాత్తు గాయపడి ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్న 8వ తరగతి విద్యార్థి ఆంజనేయులు, ఈ నెల 21 న గిద్దలూరు కళాశాల బాలుర వసతి గృహంలో పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థి శివకుమార్‌ను మంత్రి శనివారం పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆ విద్యార్థులకు ప్రమాదమేమీ లేదని వైద్యులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఆంజనేయులు, శివ కుమార్ ఆరోగ్య పరిస్థితి బాగుందన్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వీరికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు మంత్రి వెంట ఒంగోలు ఆర్‌డిఒ కె.లక్ష్మీ ప్రసన్న, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్, జిజి హెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

శింగరాయకొండ : శింగరాయకొండ ఎస్‌సి బాలురు హాస్టల్‌లో ఓ విద్యార్థి శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకొని గాయపడ్డాడు. టంగుటూరు మండలం రావివారి పాలెం గ్రామానికి చెందిన స్వర్ణ ఆంజనేయులు అనే విద్యార్థికి ఈ ప్రమాదంలో గాయపడ్డాడు. ఆ సమయంలో వార్డెన్ లేకపోవడంతో తోటి విద్యార్థులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. స్థానికుల

గాయపడిన విద్యార్థిని పరామర్శిస్తున్న మంత్రి స్వామి

సమాచారంతో స్పందించి సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మీ నాయక్ హుటాహుటినా శింగరాయకొండ వెళ్లి గాయపడిన విద్యార్థిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అనంతరం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి వీడియో కాల్ ద్వారా ఆసుపత్రి నుంచి విద్యార్థి పరిస్థితి గురించి వివరించారు. స్పందించిన మంత్రి వెంటనే డాక్టర్లతో మాట్లాడి విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతునన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటి మాదిగ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియానీ కలిసి వినతి పత్రం అందజేశారు. గాయపడిన విద్యార్థిని స్వాంతన సేవాసమితి డైరెక్టర్ రావినూతల జయ కుమార్ పరామర్శించారు.

కార్గిల్ అమరవీరుల త్యాగాలు గర్వకారణం

కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

కార్గిల్ విజయం భారత సైనిక సౌకర్యానికి నిదర్శనమని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. కార్గిల్ విజయ్ దివస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తర్లుపాడు రోడ్ లోని అమరవీరుల స్థూపం కార్మిక శాఖ మంత్రి సుభాష్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన ఆర్మీ ఉద్యోగులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత సరిహద్దుల వద్ద వాస్తవాధీన రేఖను దాటి మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని సుమారు 80 రోజుల వీరోచిత పోరాటంతో తరిమికొట్టినట్లు తెలిపారు. 1999 జులై 26న 'ఆపరేషన్ విజయ్'ను విజయవంతంగా పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, టిడిపి నాయకుడు వక్కలగడ్డ మల్లికార్జున్, మార్కాపురం వ్యవసాయ

మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను సన్మానిస్తున్న విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు

మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ మలపాటి వెంకటరెడ్డి, బిజెపి నాయకుడు కృష్ణారావు, విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్ని సార్లు చెబుతారు?

చెప్పిందే చెప్పడం. పదేపదే చెప్పడం. వినేవాళ్లకే విసుగు పుడుతోంది. ఏడాది దాటిపోయింది. ఇంకెప్పుడు అన్నదే ప్రశ్న. మంత్రులు పశ్చిమాన అదే మాట. మార్కాపురం జిల్లా త్వరలో చేస్తామని మరోసారి ఇన్‌ఛార్జిమంత్రి ఆనం రామనారాయణరెడ్డి దోర్నాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రకటించారు. పశ్చిమ ప్రాంతానికి మంత్రులు ఎవరు వెళ్లినా అనివార్యంగా వారినోట ఈమాట చెప్పకతప్పడం లేదు. ఎందుకంటే ఎన్నికలకు ముందు మార్కాపురం జిల్లాపై హామీ ఇచ్చారు. ఏడాది దాటింది. రెండో ఏడాదిలోకి అడుగుపెట్టాం. గతంలో సిఎం చంద్రబాబు మార్కాపురం వచ్చారు. ఆ సమయంలో మార్కాపురం జిల్లా త్వరలో చేస్తామని హామీ ఇచ్చారు. ఇపుడు జిల్లాల సరిహద్దుల కోసం మంత్రులతో కమిటీ వేశారు. మళ్లీ కొంత కదలిక వచ్చిందనే చర్చ సాగుతోంది. ఈ కమిటీ ఎపుడు అధ్యయనం చేయాలి?ఎవరి నుంచి అభిప్రాయాలు తీసుకోవాలి? అన్నదే చూడాలి. కమిటీలు అంటే సహజంగా కాలయాపన కోసమేనన్న నానుడూ ఉంది. అదే బాటలో ఇదీ ఉంటుందా?లేక ఇచ్చిన హామీ అమలు చేస్తారా.అన్నదీ త్వరలో తేలనుంది. ఇక వెలిగొండపైనా ఇదే మాట చెప్పారు. వాస్తవానికి వెలిగొండపై తీవ్ర నిర్లక్ష్యమే కొనసాగుతోంది. నిర్వాసితులను పూర్తిగా వదిలేశారు. వారికి ఇవ్వాల్సిన ప్యాకేజీలు మరిచారు. జరగాల్సిన పనులూ నత్తనకడన సాగుతున్నాయి. క్యాబినెట్‌లోనూ దీనికి ప్రాధాన్యత లేదు. నిధుల కేటాయింపులు మొక్కుబడిగా ఉన్నాయి. అయితే దీన్ని వచ్చేఏడాది పూర్తిచేస్తామని గడువు పెట్టారు.ఇలాగడువులు వెలిగొండకు ఏళ్లతరబడి వినిపిస్తూనే ఉన్నాయి.వెలిగొండ ప్రాజెక్టు పూర్తికాలేదు.రైతుల కల నెరవేరలేదు.

పొగాకు రైతులను పూర్తిగా వదిలేశారా? ఆఖరిలోనైనా ప్రభుత్వం దృష్టిసారిస్తుందా?అంటే కనిపించడం లేదు.బర్లీ పొగాకు కొనుగోలు కోసం మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించారు. అక్కడా కొనుగోళ్లలో వేగం లేదు. నిరంతరం పాలకపక్షనేతలు కేంద్రాలను సందర్శిస్తున్నారు.కొనుగోళ్లు పూర్తికాలేదు. వేలంలో చూస్తే మార్క్‌ఫెడ్ వస్తుందా ?లేదా ?స్పష్టత లేదు. వ్యాపారులు దోచుకుంటున్నారు. ధరలు పెరగడంలేదు. తిరస్కరించే బేళ్ల సంఖ్య నిత్యం 25 శాతం తగ్గడం లేదు.కిలో పొగాకు సగటు ధర రూ.241 ఉంది. ఇప్పటికే 76.58 మిలియన్ కిలోలు అమ్ముకున్నారు. ఈఏడాది 142 మిలియన్ కిలోలు పండుతుందని అంచనా.ఇంకా సగం పొగాకు రైతుల వద్దే ఉంది. కిలో పొగాకు గరిష్ట ధర రూ.280 మించడం లేదు. వేలంలో పోటీలేదు. ప్రభుత్వ రంగసంస్థలను దించేయోచన కనిపించడం లేదు. దీంతో వ్యాపారుల ఇష్టారాజ్యమైంది. రైతులు రోడ్లెక్కుతున్నా పట్టించుకోవడం లేదు.మొదట్లో మంత్రులు కేంద్రాలను సందర్శించారు.తర్వాత వదిలేశారు.అటు వైపు కూడా కన్నెత్తి చూడటంలేదు. బర్లీపొగాకు సాగును బాపట్ల జిల్లాలో నిషేధించారు. వచ్చేఏడాది పంట వేయరాదని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. పొగాకు పంటపై నిర్దిష్టమైన అవగాహన, విధానం లేకపోవడమే ఈ దుస్థితికి కారణం.

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది.దీని ప్రభావంతో అక్కడక్కడా స్వల్పంగా వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణం మారింది. ఈ వర్షం ఖరీఫ్ పంటలకు ఊపిరిపోస్తుంది.సాగు కూడా ముందుకు సాగలేదు. వర్షాభావం వెంటాడుతోంది. ఈనెలలో వర్షాలు కురిస్తేనే ఖరీఫ్ పంటల సాగు ముందుకుపోతుంది. ఆగస్టులో ఖరీఫ్ సీజన్ కూడా ముగియనుంది.

పాలకపక్షనేతలు ఇంటింటికీ తిరిగే కార్యక్రమం నెమ్మదించింది. హడావిడి తగ్గింది.ప్రారంభంలో కొద్ది రోజులు ముమ్మరంగా తిరిగిన ఎమ్మెల్యేలు ఇపుడు వేగం తగ్గించారు. నియోజకవర్గంలో అన్ని ఇళ్లకు తిరగాల్సి ఉంది. ఎక్కువ శాతం మంది మొక్కుబడిగానే తిరిగారు.వీధుల్లో పాదయాత్రలు చేశారు.ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగింది పెద్దగా లేదు. నాలుగు ఇళ్లకు వెళ్లి కరపత్రాలు ఇచ్చి సభలు పెట్టి మీటింగు చెప్పి వస్తున్నారు. జనాన్ని కదిలిస్తే అనేకం వస్తున్నాయి. పెన్షన్లు, ఇళ్లస్థలాలు, రుణాలు వంటి వ్యక్తిగత సమస్యలు వస్తున్నాయి.జనం అడిగిన సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి వస్తున్నారు.

జిల్లాలో ఇంజినీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్లు ఆశాజనకంగా లేవు.ఏకాలేజీలోనూ సీట్లు పూర్తిగా నిండలేదు. కేవలం రెండు కాలేజీల్లో 90 శాతం నిండగా మిగతా కాలేజీల్లో అరకొరగానే చేరారు.కొన్ని కాలేజీల్లో పదుల సంఖ్యలోనే చేరారు.కారణాలను పరిశీలిస్తే సౌకర్యాలతో పాటు ప్లేస్‌మెంట్లు తగ్గాయి. ఎక్కువ శాతం మంది విద్యార్థులు తమిళనాడుకువెళుతున్నారు.అక్కడ యూనివర్శిటీల్లో చేరితే కనీసం ఏదో ఒక ఉద్యోగం వస్తుందనే ఆశాభావంలో ఉన్నారు. ఇక్కడ చేరితే ఉద్యోగాలు లేవనే చర్చ బాగా పెరుగుతోంది.నిజంగానే ఇక్కడ కాలేజీలు కంపెనీలతో చర్చలు జరిపి ఉద్యోగాలు తెప్పించే పనిలో కనిపించడం లేదు.80శాతం మంది ఇంజినీరింగ్ పట్టాలు తీసుకుని ఖాళీగానే ఉంటున్నారు. చిన్నచిన్నఉద్యోగాల్లో చేరుతున్నారు. దీంతో జిల్లాలోని ఇంజినీరింగ్ కాలేజీలకు ప్రాధాన్యత తగ్గింది.